# స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్ మండలంలో జెండా ఆవిష్కరణలు




పెద్దపల్లి జిల్లా , ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి): కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, కుల సంఘాల భవనాలు, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి జెండా ఆవిష్కరించారు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజలు కులమతాలకు అతీతంగా పండగ వాతావరణంలో జెండా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని పేర్కొంటూ మండల ప్రజలకు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ రాంచెంద్రం రెడ్డి, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచే పేద విద్యార్థులకు సి డి ఆర్ ట్రస్ట్ స్కాలర్షిప్స్

**జెడ్. పి. హెచ్. ఎస్. (బాయ్స్) హెచ్ఎం. లత**



నాగర్ కర్నూల్ ఆగస్టు 15(వుదయం ప్రతినిధి) స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో చదువుతున్న , ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు ప్రోత్సాహక స్కాలర్షిప్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీ.లత తన చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తెలకపల్లి మండలం దాసుపల్లి గ్రామానికి చెందిన, సిగ్మా సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకులు చీమర్ల దామోదర్ రెడ్డి మన ప్రాంతంలోనే విద్యాభ్యాసం చేసి స్వయంకృషితో సాఫ్ట్వేర్ సంస్థను స్థాపించి, మన ప్రాంతంలోని అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి, ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కృషి చేశారన్నారు. ఆయన మన ప్రాంతంలోని ప్రతిభావంతమైన పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత 8 సంవత్సరాలుగా, ప్రభుత్వ పాఠశాలలో 9, 10 తరగతిలు చదివే ప్రతిభావంతమైన విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందజేయడం జరుగుతోంది. ఈ సంవత్సరము నాగర్ కర్నూల్, తెలకపల్లి మరియు తాడూరు మండలాలలోని 9, 10 తరగతులు చదువుతున్న ప్రతిభావంతమైన 120 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక లక్ష ఇరవై వేల రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8 మంది ప్రతిభావంతమైన విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. ఇట్టి నగదు ప్రోత్సాహక బహుమతులను మూడు మండలాలలోని అన్ని ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతిలు చదువుతున్న విద్యార్థులందరికీ రెండు మాసాలకు ఒకసారి అందజేయడం జరుగుతుందని తెలియ చేయడం సంతోషదాయకమన్నారు.

విద్యార్థులు చక్కగా చదువుకుంటే చాలామంది దాతలు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రతిభకు పేదరికం అడ్డు రాదని తెలియజేస్తూ చీమర్ల దామోదర్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిఆర్ స్టూడెంట్ స్కాలర్షిప్ కోఆర్డినేటర్ జగదీశ్వర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు శోభన్ బాబు, శ్యాంసుందర్ రెడ్డి,అరుణ, తిరుపతయ్య, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# జాతీయ జెండాను ఎగురవేసిన కాంగ్రెస్ నేత మహ్మద్ అయూబ్



వరంగల్, ఆగస్టు 15(వుదయం జిల్లా ప్రతినిధి) : 79 వ స్వాతంత్ర దినోచ్వం పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజక వర్గంలో జాతీయ జెండా ను కాంగ్రెస్ నేత మహమ్మద్ ఆయుబ్ ఎగురవేశారు. అనంతరం సంబరాలు జరుపుకున్నారు. దీనిలో భాగంగా కొత్తవాడలో సిరాజ్ ఓదెలు, సంపత్ లు ఆధ్వర్యంలో ఎల్ బి. నగర్ ఇమేనియెల్, కయిరాతి శేఖర్ ఆధ్వర్యంలో, దేశాయిపేట్ కిషన్, గిన్నారం రాజు ఆధ్వర్యంలో నాజ్మత్ పుర బోట్ల ప్రేమలత నితిన్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు బోట్ల ప్రసాద్, క్యాతం శ్రీను, రజిత, రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ ప్రాంతాలలో జెండాను కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ అయూబ్ అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జన్ను ఆదాం, గిన్నారం రాజు డివిజన్ అధ్యక్షులు బోట్ల ప్రసాద్, పెండ్యాలా కిషన్, ప్రమీల, నూతన్, క్యాతం శ్రీను, పద్మశాలి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ పద్మా, వినోద, రజిత, నితిన్ క్రాంతి ఉమర్అజార్, ఐత క్రాంతి, తాజామ్ముల్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితర నేతలు, పెద్దలు పాల్గొన్నారు.

# మధిరలో బిజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మధిర ఆగస్టు 15,(వుదయం ప్రతినిధి) 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని గౌరవ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ప్రారంభమైన హర్ గర్ తిరంగా కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రజల హృదయాలను ఏకం చేస్తూ నిజమైన దేశ భక్తిని చాటుతోంది. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవాన్నిపురస్కరించుకొని భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో మధిరమున్సిపాలిటీ పార్టీకార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేయ్యటం జరిగినది. ప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయటంజరిగినది. ఈకార్యక్రమం లో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు,బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు,జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, జిల్లా నాయకులు పాపట్ల రమేష్,జిల్లా మన్కి బాత్ కన్వీనర్ మర్సకట్ల స్వర్ణకర్, మండల నాయకులు దోర్నాల దినకర్,పెరుమాళ్లపల్లి మోహనరావు,మాదవసాయితదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, జాతిపిత గాంధీజీ చిత్రపటాలకు నివాళులర్పించి జాతీయ జెండా ఆవిష్కరించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు*
*డిసెంబర్ కల్లా హామీలన్నీ అమలు చేస్తాం.*
*ప్రతీ జర్నలిస్టు, వారి కుటుంబ సంక్షేమం కోసం పాటుపడుతున్నాం*
*రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా గౌరవ సభ్యులకు ఇన్సూరెన్స్ లు చేయించిన ఘనత మా కమిటీదే*
*జర్నలిస్టుల చిరకాల వాంఛను తీర్చేది మేమే.*
*15 రోజుల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పుతాం*
*అనారోగ్యంతో బాధపడుతున్న 100 మందికి పైగా జర్నలిస్టులకు వ్యక్తిగత సాయం చేసిన చరిత్ర మా కమిటీదే*
*10 రోజుల్లో సభ్యులకు ప్రైవేట్ లో ఇళ్ల స్థలాల విధివిధానాలు*
*గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య*



హనుమకొండ, ఆగస్టు 15(వుదయం జిల్లా ప్రతినిధి) : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య అన్నారు. సభ్యులకు మేలు చేస్తున్న క్రమంలో వచ్చే అడ్డంకులను అధిగమిస్తామని, కొందరు చేసే చిల్లర ప్రయత్నాలను పట్టించుకోబోమని చెప్పారు. డిసెంబర్ లోగా అన్ని హామీలను పూర్తిచేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటామని అన్నారు. జర్నలిస్టులకు మేలు చేస్తున్న క్రమంలో అన్ని యూనియన్లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పనుల చేస్తున్నప్పుడు ఏదైనా పొరపాటు జరిగితే తమ దృష్టికి తీసుకువస్తే దానిని సరిచేసుకునేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు. సభ్యులకు ఏ సందేహం ఉన్నా నేరుగా వచ్చి తీర్చుకొమ్మని కోరారు.క్లబ్ డబ్బుల ఒక్కపైసా దుర్వినియోగం చేసే ప్రసక్తేలేదని, అదే సమయంలో క్లబ్ లో నిధుల దుర్వినియోగం చేసిన వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.ఉపాధ్యక్షులు గొకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్,అల్లం రాజేష్ వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ సభ్యులు శ్రీకాంత్, అంజనేయులు,నయీంపాషా,మంచాల రాజు లతోపాటుగా ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, నేతలు తోట సుధాకర్, బుచ్చిరెడ్డి, సోమనర్సయ్య, చారి,సమద్,అశోక్, ధనుంజయ, రాజేంద్రప్రసాద్, రవి, శోభన్, యువరాజు,రమేశ్, వేణు, ప్రశాంత్, విజయభాస్కర్, కుమారస్వామి,ప్రదీప్ రాజ్, శ్రీకిషన్, ఉస్మాన్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఉత్పత్తుల ప్రోత్సాహిద్దాం. వికసిత భారతాన్ని నిర్మిద్దాం

**వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్.**



వరంగల్ ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి): 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ రాష్ట్ర, జిల్లా బిజెపి నాయకులతో కలిసి వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయం ధర్మారంలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరు దేశభక్తితో ఆగస్టు 15న మరియు జనవరి 26న మాత్రమే కాకుండా 365 రోజులు ఆ భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ముఖ్యంగా యువతను ఉద్దేశించి, తాము దేశం పట్ల బాధ్యతతో ఉండాలని, క్రమశిక్షణ అలవర్చుకోవాలని, సమాజం పట్ల కొంత సేవ భావం మరియు బాధ్యత కల్గి ఉండాలని ఉన్నతమైన ఉత్తమ దేశ పౌరులు కావాలని కోరారు. జాతీయ పండుగల విశిష్టతను, స్వాతంత్ర్య సాధనలో ఆనాటి ఎంతో మంది వీరుల త్యాగాలు ఈనాటి మన దేశ స్వేచ్ఛ యొక్క మూల ధనము అని గుర్తు చేశారు. ప్రజలందరూ ఎంతో చిత్త శుద్ధి తో జాతీయ గీతాలాపన చేసి మిఠాయిలు పంచుకొని పండగ చేసుకున్నారు. మన దేశం వివిధ రంగాలలో వేగవంతమైన మార్పులకు సాక్ష్యంగా నిలిచిందని, సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్' అనే సూత్రాలతో నడుస్తున్న మోదీ ప్రభుత్వం వేగంతో పాటు సున్నితత్వంతో మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభివృద్ధి వరకు, ప్రజలకు సంబంధించిన అందరినీ కలుపుకొని పోయేతత్వంతో సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు. "మన సమష్టి విజయానికి మేం గర్విస్తున్నాము. అదే సమయంలో వికసిత్ భారత్ ను నిర్మించడానికి ఆశ, విశ్వాసం, సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. దేశంలోని పలు రంగాలలో తీసుకువచ్చిన మార్పుల వివరాలను వెల్లడిస్తూ, అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు, వికాస్వాద్ను ప్రధాన స్రవంతిలోకి మోడీ తీసుకువచ్చారని, 2014లో భారత ప్రధానిగా నరేంద్ర మోడీ పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి, 'దేశం ఫస్ట్' తన ప్రతి విధానానికి మార్గదర్శకంగా ఉందని అన్నారు. ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్ అని వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతుందని అన్నారు. ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోది ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం గౌరవ ప్రధానమంత్రి అభినందనలు తెలుపుతుందని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సీందూర్ మరియు చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశంలో చూసి యావద్దేశం గర్విస్తుందని కొనియాడారు. ఆపరేషన్ సిందూర్లో మన బలగాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రతి భారతీయుడికి గర్వకారణం, మన బలగాలు సరిహద్దు అవతల ఉన్న ఉగ్రవాద శిబిరాలను అత్యంత ఖచ్చితత్వంతో ధ్వంసం చేయడం అద్భుతం, ఉగ్రవాదంపై పోరుకు ఆపరేషన్ సింధూర్ ప్రపంచవ్యాప్తంగా కొత్త ఒరవడిని సృష్టించిందని వ్యాఖ్యానించారు. దేశంలోనే అత్యున్నతమైన పదవిని మహిళకు కట్టబెట్టి, ప్రధాని మోదీ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలనే ఉద్దేశంలో ముద్రలోన్లు, ఉజ్వల గ్యాస్ పథకం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ప్రవేశపెట్టారన్నారు. ముస్లిం మహిళలకు త్రిపుల్ తలాక్ రద్దు చేసి వారి సంక్షేమం కోసం కృషి చేశారని వివరించారు. మహిళలు అన్నింటా ముందుండాలనే లక్ష్యంతో మోడీ సర్కార్ నారీ శక్తి వందన్ ను తీసుకొచ్చిందన్నారు. విద్యా, ఉద్యోగం ఇలా అన్నింటిలో మహిళలు చరిత్ర సృష్టించాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. నారీ శక్తి వందన్ చట్టం విధాన, చట్టాల రూపకల్పనలో మహిళల భాగస్వామ్యానికి ప్రధాన అవరోధాన్ని తొలగిస్తుందని, సమ్మిళిత పాలన యొక్క కొత్త శకాన్ని తెరపైకి తెస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్ మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునారెడ్డి, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కాసు శిల్ప, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నోముల రతన్, కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్, బిజెపి నాయకులు మహమ్మద్ రఫీ,ముంద్రాతి వెంకటేశ్వర్లు, కోమాకుల నాగరాజు, బండి సుజాత, గోదాసి అశ్విన్, బొడ్డు రాకేష్, 16వ డివిజన్ అధ్యక్షురాలు జలిగపు ప్రసన్న, గబ్బెట ప్రవీణ్, సురేందర్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వాతంత్రం వల్లే స్వేచ్ఛ సమానత్వం

**గ్రామ స్వరాజ్యమే కాంగ్రెస్ అజెండా. త్యాగదనుల స్ఫూర్తిని వృధా కానివ్వం.**
**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**



నాగర్ కర్నూల్ ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) : స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం రావడం జరిగిందని దానివల్లే ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం హక్కులు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు . శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యాలయ స్థలంలో పాత మార్కెట్ యార్డ్ సమీపంలో జాతీయ జెండాలను ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మరియు పార్లమెంట్ సభ్యులు డాక్టర్మల్లు రవి ఎగురవేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ స్వరాజ్యానికి పెద్దపీట వేయడం జరిగిందని గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తమ సర్కారు కృషి చేస్తుందని అన్నారు. యువత అసాంఘిక కార్యక్రమాల వైపు దిష్టి సారించకుండా సమాజ సేవ కోసం దృష్టి సారించాలని కోరారు,

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఉత్తమ సేవా పురస్కారం

**-పిఓ రాహుల్**
**రేషన్ షాపు, జీసీసీ పెట్రోల్ బాంక్ - బాలు నాయక్**



అన్నపురెడ్డిపల్లి ఆగస్టు 15 :(వుదయం ప్రతి నిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి లో ఉత్తమ రేషన్ షాప్ డీలర్, జీసీసీ పెట్రోల్ బంక్ విధినిర్వహణలో భాగంగా ఐటీడీఏ పీవో రాహుల్ చేతులమీదగా అన్నపురెడ్డిపల్లి ప్రభుత్వ ఉద్యోగి అయిన భూక్య. బాలు నాయక్ కు ప్రజా సేవకు తమ విధులను అంకితభావంతో నిర్వర్తించినందుకు ఐటీడీఏ పి.ఓ రాహుల్ వారిని ప్రశంసా పత్రం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అందజేసి సత్కరిస్తారు...



జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

# అటవీ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

కరీంనగర్, ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి): జన్నారం మండలంలోని ఇందన్పల్లి ఎఫ్ఆర్ఓ శ్రీధర్ చారి, అటవీ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. మనిషి మనుగడకు అడవి కూడా ముఖ్యమని ఆయన తెలిపారు. శుక్రవారం ఆయనను విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కడార్ల నరసయ్య, ప్రధాన కార్యదర్శి నర్సింగోజీ శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ రుక్మిణి కళ్యాణమహోత్సవము

**భగవంతుని కళ్యాణం లోకానికి శుభదాయకం. ఆరుట్ల శ్రీధరాచార్య పురోహితులు పిలుపు దేశ ప్రజలందరూ బాగుండాలి గంధం నరేందర్ ఆలయ కమిటీ చైర్మన్.**



నర్సంపేట ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణం ద్వారక పేటలో శ్రీశ్రీశ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం రోజున ఆలయ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా సమక్షంలో ఆలయ అర్చకులు శ్రీ శ్రీధర్ ఆచార్యుల ఆధ్వర్యంలో వేద పండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ ద్వారక వేణుగోపాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాస సందర్బంగ ఉదయ పూర్వం మూల విరాట్టులకు తిరుమంజనం, విశేష వస్త్రా లంకరణ, ఆనంతరంశ్రీ రుక్మిణి కళ్యాణము 450 మంది మహిలల మధ్య ఘనంగా జరిగింది, ఆనంతరంశ్రీ లక్ష్మి సువాసిని పూజ కార్యక్రమం పురస్కరించుకుని శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి పూజలు ఘనంగా జరిగాయి, కార్యక్రమ అనంతరం 250 మంది మహిళలకు వాయినం ఇచ్చారు, మహిళలు స్వామి వార్లకు కళ్యాణంలో వడిబియ్యం సమర్పించారు, ఒకరినొకరు కుంకుమ బొట్టు పెట్టుకున్నారు, చివరగా మాల మార్పిడి పాట లో అందరూ ఆటా పాట సందడి చేశారు. ఈ సందర్బంగా అర్చకులు శ్రీధరాచార్య మాట్లాడుతూ ప్రతి ఏటా ఇలానే ఉత్సవాలు జరుగుతాయాని అందరు సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, కమిటీ బాధ్యులు, మహిళలు భక్తులు వికాస తరంగిణి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఆనంతరం స్వామివారి తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాదం నిర్వహించారు.

# ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

**అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ....**



చంద్రుగొండ, ఆగస్టు 15: (వుదయం ప్రతినిధి) :ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి చేతుల మీదుగా బెండాలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లలో గృహప్రవేశాల కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ స్పష్టం చేశాడు. శుక్రవారం బెండాలపాడు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి, ఏ ఇండ్లను సిఎం చేతుల మీదుగా ప్రారంభించేందుకు వీలు ఉంటుందనే విషయాలను మండల అధికారులు, గ్రామస్తులతో కలిసి పరిశీలించాడు. ముఖ్యమంత్రి చేత ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభించుకోవడం గ్రామస్తులకు మంచి జరుగుతుందని, దీనికి సానుకూలంగా మనం మలచుకోవాలన్నారు. సమన్వయంతో పనిచేసి, సిఎం పర్యటనను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో హౌజింగ్ ఏఈ రాము, నాయకులు మాలోత్ భోజ్యానాయక్, సారేపల్లి శేఖర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు...

# నెహ్రూ నగర్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




కాజీపేట, ఆగస్టు 15(వుదయం ప్రతినిధి) : ఆగస్టు 15 స్వాతంత్ర దినం పురస్కరించుకొని మడికొండ యూనియన్ బ్యాంక్ నెహ్రూ నగర్ కాలనీ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను తొలిసారిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కాలనీవాసులు ఘనంగా నిర్వహించుకున్నారు కాలనీ వాసులు మాత్మ గాంధీ కి అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. సీనియర్ నాయకులు బొజ్జ సమ్మయ్య యాదవ్ జెండాను ఆవిష్కరించారు. .అనంతరం సమ్మయ్య యాదవ్ మాట్లాడుతూ ఎందరో మహానుభావాల కృషి ఫలితమే మన స్వాతంత్రం అని, ఈ స్వాతంత్ర్యాన్ని మనము ఐక్యతతో పరిరక్షించుకుంటు అందరూ ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రమేష్, రాజశేఖర్, శ్రీనివాస్ సారంగపాణి, శేఖర్, శివకుమార్, నజీర్, హరీష్, సనత్ రాజకుమార్, విద్యార్థులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన న్యాయమూర్తి శ్రీమతి వినోద.**



నర్సంపేట వఆగస్టు 15 వుదయం ప్రతినిధి): నర్సంపేట ఆధాలత్ ప్రా%శీ%గణంలో నబ్ కోర్ట్ న్యాయమూర్తి శ్రీమతి వినోద జాతీయ జెండాని ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొనిదేల. సంజయ్ కుమార్, న్యాయవాద బృందం, కోర్టు సిబ్బంది పోలీసు గౌరవ వందనముతో త్రివర్ణపాతకము న్యాయమూర్తి ఎగురవేశారు. జాతిపిత గాంధీ కి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి న్యాయమూర్తి మరియు న్యాయవాద బృందం పూలమాల వందనం సమర్పించారు. శ్రీమతి వినోద న్యాయమూర్తి అందరికి ఫ్లాగ్ హొస్టింగ్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాదులు గూల్ల. ప్రభాకర్, కార్యదర్శి మొటూరి.రవి, కోశాధికారి. రంగనాధ స్వామి, సునీత, మెంబర్ బొడ్డుపల్లి. అజయ్, కేదారి, తిరుమల్, జూనియర్ న్యాయవాదులు పండుగ శ్రీనివాస్ వీరేశం, మంకాల.ప్రభాకర్, కోర్ట్ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన జువ్వాడి నర్సింగరావు





మెట్ పల్లి ఆగస్టు 15 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

**జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అంతకుముందు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పుర ప్రముఖులను అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం మంత్రి జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు ఉత్తమ సేవలు అందించిన అధికారులు ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి తిలకించి వివరాలను తెలుసుకున్నారు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్యఅతిథి మంత్రి జిల్లా కలెక్టర్ ఎస్పీ జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు ఈ వేడుకలల్లో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం డాక్టర్ సంజయ్ కుమార్ మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ అదనపు కలెక్టర్ బిఎస్ లత స్థానిక ప్రజా ప్రతినిధులు అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రజలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ మామిండ్ల రాజు



హనుమకొండ, ఆగస్టు 15(వుదయం జిల్లా ప్రతినిధి) : 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 31వ డివిజన్ కార్పొరేటర్ ఆఫీస్ లో జాతీయ జెండాను కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గాంధీజీ, నెహ్రూ, సుభాస్ చంద్రబోస్ మొదలైన మహనీయుల త్యాగఫలితంగా స్వాతంత్ర్యము సిద్ధించిందనీ, త్యాగధనుల, మహనీయుల , స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మనం ఎప్పటికీ స్మరించుకోవాలని కార్పొరేటర్ మామిండ్ల రాజు అన్నారు. అనంతరం డివిజన్ పరిధిలోని వివిధ వాడలల జెండా కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మోహన్ రావు, స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన భోగ శ్రావణి



జగిత్యాల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం కమల నిలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ నేడు అగ్రరాజ్యాలతో పోటీపడుతూ మన దేశం ఒక ఆర్థిక శక్తిగా ఎదిగిందని చెప్పుకునేందుకు మనమంతా గర్వపడాలని నేడు భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతోంది అంతేకాదు ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కూడా భారతదేశం అవతరించింది అయితే ఈ కీర్తి శిఖరాలను చేరుకోవడానికి మన దేశం స్వాతంత్రం పొందడానికి ఎంతో మంది త్యాగధనులు తమ జీవితాలను సైతం త్యాగం చేశారు సామ్రాజ్యవాద వలసవాద బ్రిటిష్ పాలన నుంచి మన దేశం 1947 ఆగస్టు 15వ తేదీన స్వతంత్రం పొందింది పూజ్య బాపూజీ నేతృత్వంలో ప్రపంచ చరిత్రలోనే తొలిసారిగా సత్యం అహింస మార్గాలతో బ్రిటన్ సామ్రాజ్యాన్ని పెకిలించిన భారత దేశం స్వతంత్రాన్ని రోజు ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటున్న సందర్భంగా ప్రతి భారతీయ పౌరులందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్ అనుమల్ల కృష్ణ హరి జిల్లా కార్యదర్శి సాంబరి కళావతి దూరిశెట్టి మమత పుష్ప రెడ్డి కాశెట్టి తిరుపతి కుర్మా రమేష్ దిటి వెంకటేష్ రాజశేఖర్ గౌడ్ అబ్బడి సోమేశ్వర్ బద్దెల గంగరాజాం అది మల్లారెడ్డి పిండేరు శ్రవణ్ లింగ రెడ్డి భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పచ్చని పంట పొలాల్లో మూడు రంగుల జెండా పండగా... 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...

**జాతీయ జెండాను ఆవిష్కరించిన కోడిపెల్లి గోపాల్ రెడ్డి**



కోరుట్ల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా మెరుపు మేరకు కథలాపూర్ మండలం దూలూరు గ్రామంలో రైతులతో కలిసి పచ్చని పొలాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ నాయకులు జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడి పెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతుల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు రైతులకు సబ్సిడీ రూపంలో ఎరువులను ప్రపంచ దేశాల కన్నా తక్కువ ధరలు అందజేస్తున్నారన్నారు రైతులందరూ భావితరాల కొరకు సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని పురుగుల మందుల వాడకండి తగ్గించాలని సూచించారని అదేవిధంగా స్వాతంత్ర భారతదేశం కొరకు అనేకమంది త్యాగం చేశారని వారి త్యాగాలను స్మరించుకుంటూ ఈ దేశాన్ని ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత రైతుల దేనిని మన భారతదేశం ఇప్పుడు వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్లో చాలా గణనీయమైన అభివృద్ధి చెందిందని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవీందర్ మాజీ సర్పంచ్ దయ లక్ష్మీనర్సయ్య బిజెపి నాయకులు మీన్ రెడ్డి జలంధర్ రెడ్డి రాజేష్ రాజు మోహన్ రెడ్డి గంగాధర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా , ఆగస్టు 15 వుదయం ప్రతినిధి): పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శుక్రవారం ప్రారంభించారు. ఫారెస్ట్ అధికారుల నివాస గృహ సముదాయాన్ని రూ. 55 లక్షల నిధులతో ప్రారంభించి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించి, ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అదనంగా రూ. 32 లక్షల నిధులతో గ్రామంలోని సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ముందుగా వనమహోత్సవం లో భాగంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఖాళీ ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని, ప్రతి ఇంటి వద్ద పచ్చదనం పెంపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిరుపేదలకు గూడు కల్పించడమే ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపై ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. గ్రామాల్లో మౌళిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ముందుందని పేర్కొన్నారు. సబ్బితం జలపాతం అభివృద్ధికి రూ. 6 కోట్లు మంజూరు చేయించామని, రోడ్డు సౌకర్యాలకూ నిధులు కేటాయించనున్నట్లు హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం కలిసే ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, డీఎఫ్ఓ శివయ్య, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, ఎంపీడీఓ శ్రీనివాస్, అటవీ క్షేత్రాధికారి సతీష్ కుమార్, సెక్షన్ అధికారి అమీరుద్దీన్, జోన్ బీట్ అధికారి మాధురి, గ్రామ ప్రత్యేకాధికారి రాజ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి అఫ్జల్, నాయకులు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, బండారి రాంమూర్తి, సందనవేన రాజేందర్, కలబోయిన మహేందర్, ఆడెపు వెంకటేష్, గంట రమేష్, చందా శంకర్, నూనె రమేష్, గుమ్మడి ప్రసాద్, కందుల అశోక్, గుర్రాల రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...




కోరుట్ల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల డిపో గ్యారేజీ ఆవరణలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా డిపో మేనేజర్ మనోహర్ జెండా ఎగరవేసి విధి నిర్వహణలో అత్యధిక ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకి ప్రశంస పత్రాలను అందజేశారు అలాగే ప్రతి పారామీటర్లో ప్రతి ఒక్క ఉద్యోగి అంకితభావంతో పని చేసి కోరుట్ల డిపో అభివృద్ధికి పాటుపడాలని డిపో మేనేజర్ తెలిపారు ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు సెక్యూరిటీ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు

# మునుగోడులో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ

మునుగోడు, ఆగస్టు 15 వుదయం ప్రతినిధి): 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని, పేద ప్రజలకు స్వాతంత్ర ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు స్పాట్ డెడ

నల్లగొండ, ఆగస్టు 15 వుదయం ప్రతినిధి): తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లికి చెందిన బొల్లం వెంకన్న (21) రాత్రి నల్గొండలో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, కలెక్టరేట్ సమీపంలో పెట్రోల్ బంక్ నుంచి వేగంగా వచ్చిన టాటా ఏసీ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకన్న తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## క్యాంప్ ఆఫీస్ జెడ్పి కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ...

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్




జగిత్యాల ఆగస్టు 15 (పుదయం ప్రతినిధి) స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి బి సత్య ప్రసాద్ తన క్యాంప్ కార్యాలయం తో పాటు జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హెూదాలో జాతీయ పథకాలను ఆవిష్కరించారు అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పోలీసుల గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర బిఎస్ లత జెడ్పి సిఈఓ గౌతమ్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

## పశువులు రాత్రి రోడ్లపై సంచరిస్తే చర్యలు

-ఎస్ ఐ కిరణ్ కుమార్



బెల్లంపల్లి, ఆగస్టు15 (పుదయం ప్రతినిధి) పశువులు రాత్రి వేళ రోడ్లమీద సంచరిస్తూ వాహనదారులకు అడ్డంకిగా మారి ప్రమాదాలకు గురవుతున్న పశువుల యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, వాటిని గోశాలకు తరలిస్తామని తాండూరు ఎస్ ఐ కిరణ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన బోయాపల్లి ప్రజలతో మాట్లాడుతూ. వాహన ప్రమాదాలకు కారణభూతమవుతున్న రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పశువులను యజమానులు రాత్రి వేళ వాళ్ళ ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని, రోడ్లపై వదిలితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జన్నారంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




%జన్నారం, ఆగస్ట్ 15(పుదయం విలేకరి) జన్నారం మండలంలో జాతీయ జెండా రెపరెపలాడింది. శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అధికారులు, నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జన్నారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్,స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై అనూష,ప్రెస్ క్లబ్ భవనంలో అధ్యక్షుడు చిలువేరి నర్సయ్య ఎంఈఓ కార్యాలయంలో ఏంఈఓ విజయ్ కుమార్,వర్తక సంఘ భవనంలో ఆ సంఘ అధ్యక్షుడు వొజ్జల వామన్ కుమార్,పలు పార్టీల అధ్యక్షులు, పలు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు అమరులయ్యారని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు.

## పిఓ చేతుల మీదుగా అవార్డు అందుకున్న బుర్ర మానస



ఖానాపూర్, ఆగస్ట్ 15(పుదయం విలేకరి) విద్యార్థుల భవిష్యత్తు అధ్యాపకుల చేతుల్లోనే ఉందని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కుష్బూ గుప్త అన్నారు. శుక్రవారం రోజున 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఐటిడిఏ కార్యాలయలయంలో పలువురికి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగంలో అత్యుత్తమైన ఫలితాలు అందించినందుకుగాను ఆంగ్ల అధ్యాపకురాలు బుర్ర మానస ను అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందికి సన్మానం





బెల్లంపల్లి, ఆగస్టు15 (పుదయం ప్రతినిధి) 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తాండూరు మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణ సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి తో పాటు సిబ్బందిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి తాండూర్ మండల ప్రధాన కార్యదర్శి మామిడి విఘ్నేష్ మాట్లాడుతూ.. పారిశుద్ధ కార్మికుల పాత్ర గ్రామపంచాయతీలో శుభ్రత స్వచ్ఛతలో భాగంగా వీళ్ళ పాత్ర కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమము లో 136 బూత్ అధ్యక్షులు గజ్జెల జనార్ధన్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి అరికెల శంకర్, సోషల్ మీడియా బొమ్మెల్లి శ్రావణ్,136 బూత్ ప్రధాన కార్యదర్శి కటికెల కుమార్, దుర్కి బీరేష్ బూత్ నాయకులు కొండు సాయి చరణ్, బండి మనోజ్, వేల్పుల విశాల్, సిరికొండ శ్రీజయ్, తోగరు జశ్వంత్, ఇప్ప నవీన్, భీముని మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.....

## గ్రామ గ్రామాన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



బెల్లంపల్లి, ఆగస్టు 15 (పుదయం ప్రతినిధి) స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం తాండూరు మండల కేంద్రంతో పాటు పల్లెపల్లెల్లో ఘనంగా జాతీయ పండుగ జరుపుకున్నారు. ఉదయం నుంచే పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ చౌరస్తాలు వివిధ రాజకీయ పార్టీల ఆఫీస్ ల వద్ద జాతీయ జెండాలతో అలంకరించబడ్డాయి. తహశీల్దార్ కార్యాలయం తహశీల్దార్ జ్యోష్ణ, ఎంపిడిఓ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ అంజయ్య తో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు కలిసిజాతీయ జెండాలను ఆవిష్కరణ చేశారు.

అయా పాఠశాలలో పిల్లలు దేశభక్తి గీతాలు పాడగా, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీరమరణం పొందిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. యువతలో దేశభక్తి చైతన్యం పెంచేందుకు ర్యాలీలు, క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థులు త్రివర్ణ పతాకాలను ఊపుతూ “జై హింద్” నినాదాలతో ఉత్సాహాన్ని ప్రదర్శించారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో కొనసాగుతున్న శ్రావణమాస వేడుకలు...



శ్రావణమాస వేడుకల్లో భాగంగా కుంకుమ పూజ..

కోరుట్ల ఆగస్టు 15 (పుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శ్ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాస వేడుకల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్య లు మాట్లాడుతూ శ్రావణమాసంలో ఒక్కొక్క వారానికి ఒక్కొక్క ప్రత్యేకత ఉందన్నారు అందులో భాగంగానే శుక్రవారం రోజున మహిళల సౌభాగ్యం కొరకై కుంకుమ పూజ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు అనంతరం ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతుల తో పాటు ఎలిశెట్టి భూమారెడ్డి ముత్యాల గంగాధర్ చౌటుకురి అంజయ్య పురుషోత్తం కోటగిరి మహేష్ ఇల్లెందుల వెంకట్రాములు వెంకటేశ్వరరావు చిలుక గంగాధర్ భూమయ్య చందు శ్రీనివాస్ శేఖర్ మనోహర్ సతీష్ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్య భక్తులు మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బెల్లంపల్లి ఏరియాకు పూర్వ వైభవం



బెల్లంపల్లి, ఆగస్టు15 (పుదయం ప్రతినిధి) త్వరలో ప్రారంభం కాబోయే గోలేటి, మాదారం ఉపరితల గనుల ద్వారా బెల్లంపల్లి ఏరియా కు పూర్వ వైభవం రానుందని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం విజయభాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం గోలేటి జీఎం కార్యాలయం లో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. గాంధీజీ చిత్ర పటానికి పూల మాల వేసిన అనంతరం జాతీయ వతాకాన్ని ఎగురవేశారు. కార్యాలయం ఆవరణలో కొత్తగా నిర్మించిన వేదికను శిలాఫలకాన్ని రిబ్బన్ కట్ చేసి వేదిక ను ఆవిష్కరించారు. ఉత్తమ కార్మికులను కుటుంబ సమేతంగా సన్మానించి జ్ఞాపిక , బహుమతులు అందజేశారు. సింగరేణి న్కూల్ విద్యార్థులు నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగి భాద్యతగా పనిచేయాలన్నారు. 5 బోరుబావుల ద్వారా గోలేటి టౌన్ కు సురక్షిత నీటిని అందించడంతో టౌన్ షిప్ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బెల్లంపల్లి ఏరియా లో నిర్దేశించ లక్ష్యం మేరకు ఇప్పటి వరకు 95 శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు. త్వరలో ప్రారంభం కాబోయే గోలేటి, మాదారం ఉపరితల గనుల ద్వారా బెల్లంపల్లి ఏరియా కు పూర్వ వైభవం రానుందని అందుకు సింగరేణి యాజమాన్యం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలోసేవా సమితి అధ్యక్షురాలు పద్మ విజయభాస్కర్ రెడ్డి, ఏఐటియూసి బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, అధికారుల సంఘం అధ్యక్షుడు మచ్చగిరి నరేందర్, ఎస్ ఓ టూ జీఎం కె రాజమల్లు,ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, మదీనా భాషా, రాజేశ్వర్ రావు,సినియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్ అన్ని విభాగాల అధిపతులు జాతీయ కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ.




జన్నారం, ఆగస్ట్ 15(పుదయం విలేకరి) జన్నారం పట్టణంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఇన్వెస్టిచర్ సెరిమని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజున 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కస్తూరి సతీష్ ముందుగా జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థి నాయకులకు హౌస్ కాప్టెన్‌లు, వైస్ కాప్టెన్‌లు, అసెంబ్లీ లీడర్ల పదవీ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు,

క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతా భావన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జక్కు భూమేష్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, డైరెక్టర్లు వావిలాల రాజేందర్, శశి, కిరణ్ కుమార్, గోనె మునేందర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బాణవత్ శ్రవణ్ కుమార్, యాంకర్లు సుధారాణి, స్నేహ, లయన్స్ క్లబ్ సభ్యులు అంజితరావు ,తోట లచ్చన్న , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ లకు ఘన సన్మానం



జన్నారం, ఆగస్ట్ 15(పుదయం విలేకరి) దేశానికి అన్నం పెట్టే రైతు ఎంత ముఖ్యమో సరిహద్దుల్లో కాపు కాసే సిపాయిలు కూడా అంతే ముఖ్యమని ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు చిలువేరు నరసయ్య అన్నారు. జన్నారం మండలంలోని కలమడుగు వివేకానంద పాఠశాలలో శుక్రవారం రోజున నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని తీవ్రవాదుల గుండెల్లో దడ పుట్టించిన రేండ్లగూడ,రేవోజీపేట గ్రామాలకు చెందిన ఆర్మీ జవాన్ లు భూమేష్,రమేష్ లను పాఠశాల యజమాన్యం మండల పాత్రికేయులతో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో చిన్నారుల చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సతీష్, ఇన్ ఛార్జ్ తిరుపతి,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్సయ్య, మల్లేశం, సత్యనారాయణ, ప్రశాంత్, శ్రీనివాస్, బాల రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా పురస్కారం అందుకున్న పలువురు ఉద్యోగులు







జన్నారం, ఆగస్ట్ 15(పుదయం విలేకరి) జన్నారం మండలానికి చెందిన పలువురు ఉద్యోగులు సేవ పురస్కారం అవార్డు ను అందుకున్నారు. మండలంలోని తిమ్మాపూర్ పంచాయతీ కార్యదర్శి మేక లావణ్య,జన్నారం అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ వారి వారి విధుల్లో చేసిన సేవలకు గుర్తింపు గాను శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వారు ప్రభుత్వ సలహాదారులు ఏ. వేణుగోపాలరావు,

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే మహమ్మదాబాద్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నహీదా పర్వీన్ కు కవ్వాల్ టైగర్ రిజర్వు ఎఫ్టి పిటి శాంతారామ్,మంచిర్యాల డిఎఫ్ఓ శివ్ ఆశిష్ సింగ్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

## కోమటి చెరువులో గుర్తుతెలియని మృతదేహం కలకలం

సిద్దిపేట, ఆగస్టు 15(ఎ.ఎం.ఎస్): సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువులో శుక్రవారం గుర్తుతెలియని మృతదేహం లభించింది. మృతుడు ఎరుపు రంగు టీ షర్ట్, బూడిద రంగు నైట్ ప్యాంటు ధరించి ఉన్నాడు. వాకింగ్ కు వచ్చిన వ్యక్తి చెరువులో పడిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఆగస్టు 15 (పుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మున్సిపల్ అధికారులు సిబ్బంది కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పులిపల్పుల పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మునుగోడు, ఆగస్టు 15(ఎ.ఎం.ఎస్): మునుగోడు మండలం పులిపల్పుల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళావతి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో ఆమె బోనం ఎత్తుకొని ప్రదర్శన ఇచ్చారు. ఈ వేడుకల్లో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కృష్ణ కుమార్తె వివాహ వేడుకలో హాజరైన డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్



సత్తుపల్లి ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి మండల పరిధిలోని సిద్ధారం గ్రామంలో జర్నలిస్ట్ గోళ్ళముడి కృష్ణ స్వరూప దంపతుల కుమార్తె కీర్తి చైతన్య వివాహ వేడుకలో డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు నల్లటి రాంబాబు గోళ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ జి కృష్ణ కుమార్తె వివాహంలో హాజరైన ఖాదర్ బాబా



సత్తుపల్లి ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి మండల పరిధిలోని సిద్ధారం గ్రామం లో జర్నలిస్ట్ కృష్ణ స్వరూప దంపతుల కుమార్తె కీర్తి – చైతన్య వివాహ వేడుకలో సీనియర్ జర్నలిస్ట్ ఖాదర్ బాబా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పాషా సత్యనారాయణ పి శ్రీను కోట అశోక్ మల్లయ్య అతావుల్లా అఫ్జల్ మురళి అఫ్జల్ తదితరులు ఉన్నారు.

## సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పిఎ కిషోర్ కు ఉత్తమ అవార్డు



సత్తుపల్లి ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ పిఏ కిషోర్ ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా శుక్రవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ జిల్లా పరిషత్ సిఈఓ దీక్షా రైనా చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు కిషోర్ అందుకున్నారు.

## కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి టీ తాగిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గల ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి టీ తాగిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహకులు జువ్వాడి నర్సింగరావు ను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకుడు కార్యకర్తలు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు

## మనస్తాపంతో గోదావరిలో దూకి మహిళ ఆత్మహత్య

ధర్మపురి ఆగస్ట్ 15(వుదయం విలేకరి):మనస్తాపంతో గోదావరిలో దూకి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన ధర్మపురిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మపురి గ్రామానికి చెందిన జువ్వాడి పద్మకు ,బాపు అనే వ్యక్తితో వివాహం జరిగింది. చాలా సంవత్సరాల నుంచి బాపు కి కండ్లు కనిపించక ఎటువంటి పని చేయకుండా ఇంట్లోనే ఉంటు న్నాడు. అప్పటినుంచి అతడి భార్య పద్మ చిన్నచిన్న వ్యాపారం చేసుకుంటూ తనని, తన భర్తని పోషించుకుంటుంది. కానీ



గత కొన్ని రోజుల నుండి బాపు ఆరోగ్యం తీవ్రంగా క్షీణించడంతో మంచానికే పరిమితం అయ్యాడు. అలాంటి భర్తని పోషించలేక తీవ్రమైన మనస్థాపానికి గురై శుక్రవారం గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. పద్మ మేనల్లుడు నరేంద్రుల నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సైఉదయ్ కుమార్ తెలిపారు.

# ధర్మపురిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### –అన్ని కార్యాలయాల్లో ఎగిరిన మువ్వెన్నల జెండా

ధర్మపురి ఆగస్టు 15(వుదయం విలేకరి): ధర్మపురి మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్క రించుకొని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలల్లో మువ్వెన్నెల జెండా ఎగిరింది. స్థానిక నంది చౌరస్తా వద్ద అన్ని పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. శుక్రవారం ధర్మపురి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్సి ఎస్టీ ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే మన స్వాతంత్ర్య దినోత్సవం అని



వారిని స్మరించుకున్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు,రక్షకభట నిలయంలో సీఐ రాం నరసింహా రెడ్డి,తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్,ఎంపిడిఓ కార్యాలయంలో రవీందర్,ఎంఇఓ కార్యాలయంలో ఎంఇఓ సీతా లక్ష్మీ, ధర్మపురి కోర్టులో జడ్జి ఎ. జానకి,ఆప్కారి స్టేషన్లో సిఐ మహేందర్ సింగ్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో రాజ్ కుమార్, అటవీ శాఖ కార్యాలయంలో రేంజ్ ఆఫీసర్ శ్రీనాథ్,ఐకెపి కార్యాల యంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉయ్యాల.రజిత, పిఎసిఎస్ కార్యాలయం లో అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ చిలుముల.లావణ్య లక్ష్మణ్, తిమ్మపూర్ సహకార సంఘం లో సాయిని.సత్తన్న, ప్రాథమి క ఆరోగ్య కేంద్రంలో సూపరిండెంట్ డా.రవి,విద్యుత్ శాఖ కార్యాల యంలో ఏఈ రవి నాయక్,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు సంఘనబట్ల. దినేష్,బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు ఆకుల.రాజేష్, బీజేపీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు గాజు.భాస్కర్, టిడిపి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఉప్పల. రామ కృష్ణయ్య,కాపు సంఘం భవనంలో చిపిరిశెట్టి. రాజేష్,ఆర్ ఎంపీ%ఈ%పి ఎంపీ భవనంలో వేముల. రాజేష్,ఆయా గ్రామాల్లో గ్రామశాఖ కార్య దర్శిలు,పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రధాన ఉపాధ్యాయులు జాతీయజెండానుఎగురవేశారు. స్థానిక నంది చౌరస్థా వద్ద ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పలు రకాల వేష ధారణలో ఆకట్టుకొగా పలు సాంస్కృతిక, సినీ గీతాల కు నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్ర మంలో అన్ని కార్యాలయా ల అధికారులు,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఆయా కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన పోలీస్ పథకాల అందజేత...

**జిల్లా సుపరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

జగిత్యాల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) విధి నిర్వహణలో భాగంగా కష్టించి పని చేసే పోలీస్ అధికారులకు దానంతటదే గుర్తింపు వస్తుందని జిల్లా సుపరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అత్యంత ప్రతిషాత్మకమైన పోలీస్ పతకాలకు జిల్లా నుండి ఎంపికైన 25 మంది పోలీస్ అధికారులు సిబ్బంది కి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా పథకాలను అందజేశారు ఇదే స్ఫూర్తితో



రానున్న రోజుల్లో విధుల్లో మరింత ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తూ విధులు నిర్వహించాలని సూచించారు

లిపతకాలు అందుకున్న అధికారులు.లి

లిసేవా పథకంలి

బి రాములు (హెచ్ సి–136 సారంగాపూర్ పోలీస్ స్టేషన్) ఈ ఉ పేంద్ర రాజు (హెచ్ సి–679, డి.ఎస్ బి జగిత్యాల అహ్మద్ మొయినోద్దీన్ (హెచ్ సి–3361 సారంగాపూర్) ఎండి నసిమోద్దీన్ (ఏ ఆర్ హెచ్ సి–2880 డి ఎ ఆర్ జగిత్యాల) ఏ శంకరయ్య (హెచ్ సి–2367 డీ ఎస్ బి జగిత్యాల) సయ్యద్ తాకియోద్దీన్ (ఏ ఆర్ ఎస్ ఐ–2732 డి ఎ ఆర్ జగిత్యాల) వై పోచయ్య (ఏ ఆర్ హెచ్ సి–2718 డి ఎ ఆర్ జగిత్యాల) బి మోహన్ లాల్ (ఏ ఆర్ హెచ్ సి –2817 డి ఎ ఆర్ జగిత్యాల) ఎండి జమాల్ అహ్మద్ (ఏ ఎస్ ఐ–771 మెట్పల్లి పోలీస్ స్టేషన్) జి నరసింహారెడ్డి (ఏఎస్ఐ–1929 మెట్పల్లి పోలీస్ స్టేషన్) ఎస్ బిక్షపతి (ఏఎస్ఐ–1915 కథలాపూర్ పోలీస్ స్టేషన్) ఎం సత్తయ్య (ఏఎస్ఐ– 2249 కోరుట్ల పోలీస్ స్టేషన్) ఎస్ శ్రీనివాస్ (ఏ ఆర్ ఎస్ ఐ–7398 డి ఎ ఆర్ జగిత్యాల) ఎం మల్లారెడ్డి (హెచ్ సి –1996 మల్యాల పోలీస్ స్టేషన్) ఏ నలీన్ నాయక్ (హెచ్ సి –2380 కథలాపూర్ పోలీస్ స్టేషన్) డి శ్రీనివాస్ హెచ్ సి–412 కథలాపూర్ పోలీస్ స్టేషన్) జి రవి (హెచ్ సి–2350 మల్లాపూర్ పోలీస్ స్టేషన్) ఎండి ఇస్మాయిల్ అహ్మద్ హెచ్ డి సి –1702 మేడిపల్లి పోలీస్ స్టేషన్) ఎస్ నాగన్న ఏ ఆర్ హెచ్ సి–2815 డి ఎ ఆర్ జగిత్యాల) జి మల్లారెడ్డి ఏ ఆర్ హెచ్ సి–306 డి ఎ ఆర్ జగిత్యాల) కే రాజమౌళి హెచ్ సి–359 గొల్లపల్లి పోలీస్ స్టేషన్) ఎస్ తనోబా (హెచ్ సి–2325 ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్) బి ప్రకాష్ హెచ్ సి–2470 మెట్పల్లి పోలీస్ స్టేషన్)

లిఉత్తమ సేవా పథకంలి

ఎం రామస్వామి (ఏ ఆర్ ఎస్ ఐ–7267 డి ఎ ఆర్ జగిత్యాల) ఏ శ్రీనివాస్ (హెచ్ సి–2207 మేడిపల్లి పోలీస్ స్టేషన్)

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

**– కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.**

కోదాడ టౌన్ ఆగస్టు 15(వుదయం) కోదాడ పట్టణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్రం కోసం నాడు మహనీయుల చేసిన పోరాట త్యాగ ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామన్నారు.

ముందుగా పట్టణంలోని ప్రగతి మహిళా మండలి లో మహిళా మండలి అధ్యక్షురాలు నూనే సులోచనతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీ పార్కు, గ్రంథాలయం,మహిళా సమాఖ్య కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయజెండాను ఎగరవేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీవో సూర్యనారాయణ, ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో వాజిద్



జాతీయ జెండాను ఎగరవేశారు. కోదాడ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ జాతీయ జెండాను ఎగరవేశారు.

## ప్రభుత్వ పథకాల అమలులో ఉద్యోగుల పాత్రే కీలకం

**–ఉత్తమ పురస్కారం అందుకున్న తహశీల్దార్ శ్రీనివాస్**



ధర్మపురి, ఆగస్టు 15 (వుదయం విలేఖరి): అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని రాష్ట్ర ఎస్సి ఎస్టీ మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తహశీల్దార్ గా ఉత్తమ సేవలు అందించి నందుకు గాను ఉత్తమ సేవా పురస్కా రాన్ని శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తహశీల్దార్ శ్రీనివాస్ కు మంత్రి లక్ష్మణ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజల ముంగిట్లో చేరేలా పనిచేయాలని సూచించారు.

## అంకిత భావంతో పని చేసినందుకు ఎస్సై ఉదయ్

**కుమార్ కు ,,ఉత్తమ పౌర పురస్కారం,,**



ధర్మపురి, ఆగస్టు 15 (వుదయం విలేఖరి): అంకితభావంతో పనిచేస్తే ప్రతి ఒక్క ఉద్యోగికి గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర ఎస్సి ఎస్టీ మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ ఉత్తమ సేవలు అందించినం దుకు గాను ఉత్తమ పౌర పురస్కారాన్ని శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎస్సై ఉదయ్ కుమార్ కు మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పౌర సేవా పురస్కారాన్ని అందజేశారు. పురస్కారం అందుకున్న ఎస్సై ఉదయ్ కుమార్ ను పోలీస్ సిబ్బంది,పుర ప్రజలు అభినందించారు.

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి ) సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ 79వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చల్లగుళ్ళ నరసింహారావు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కమల్ పాషా మానుకోట ప్రసాద్ గాదె చెన్నారావు కాంగ్రెస్ పార్టీనాయకులు.

## ఎస్పీ జానకి జెండా ఆవిష్కరణ

దేవరకద్ర, ఆగస్టు 15(ఎ.ఎం.ఎస్): మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ జానకి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం అనేది స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితమని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి

## : వేపూరి తిరుపతమ్మ సుధీర్

కోదాడ టౌన్ ఆగస్టు 15(వుదయం) భారత స్వతంత్ర పోరాటంలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జాతీయ జెండాను ఎగరవేసి ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మూలంగానే మనకు తెలంగాణ రా ష్ట్రం ఏర్పాటు జరిగిందన్నసత్యా న్ని మనమంతా గుర్తు చేసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.మనం చేసేది పోరాటం,మనం తెచ్చేది స్వా తంత్ర్యం అది మన జన్మహక్కు అ ని చెప్పిన మహ కవి దాశరథి మా టలను నిజం చేస్తూ దశాబ్దాల ఉ మ్మడి పాలనకు విముక్తి కల్పిస్తూ మన పోరాటాన్ని గౌరవిస్తూ సో నియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రా ష్ట్రాన్ని ఏర్పాటు చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఘట్టంలో సోని యా గాంధీకి ఎన్ని ఇబ్బందులు, ఆ టంకాలు ఎదురయ్యాయో మీకం దరికి తెలిసిందే. అయినప్పటికి త ల్లిమనసుతో మన పోరాటాన్ని అ ర్థం చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉ త్తమ్ పద్మావతి రెడ్డి సారథ్యంలో మార్కెట్ ను అభివృద్ధి



పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులకు అధికారులకు ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేస్ చైర్మన్ బషీర్, మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, సత్య బాబు, డైరెక్టర్లు వీరబాబు, సూర్యం, వెంకటరెడ్డి, శ్రీను, శ్రీనివాస్, మనెమ్మ, సెలక్షన్ గ్రేడ్ వన్ సెక్రటరీ రాహుల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- అన్ని కార్యాలయాల్లో ఎగిరిన మువ్వెన్నల జెండా









ధర్మపురి ఆగస్టు 15(వుదయం విలేకరి): ధర్మపురి మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్క రించుకొని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలల్లో మువ్వెన్నేల జెండా ఎగిరింది. స్థానిక నంది చౌరస్తా వద్ద అన్ని పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. శుక్రవారం ధర్మపురి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్సి ఎస్టీ ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలలందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే మన స్వాతంత్ర్య దినోత్సవం అని వారిని స్మరించుకున్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు,రక్షకభట నిలయంలో సీఐ రాం నరసింహా రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్,ఎంపిడిఓ కార్యాలయంలో రవీందర్,ఎంఇఓ కార్యాలయంలో ఎంఇఓ సీతా లక్ష్మీ, ధర్మపురి కోర్టులో జడ్జి ఎ. జానకి,ఆబ్కారి స్టేషన్లో సిఐ మహేందర్ సింగ్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో రాజ్ కుమార్, అటవీ శాఖ కార్యాలయంలో రేంజ్ ఆఫీసర్ శ్రీనాధ్,ఐకెపి కార్యాలయంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉయ్యాల.రజిత, పిఎసిఎస్ కార్యాలయం లో అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ చిలుముల.లావణ్య లక్ష్మణ్, తిమ్మాపూర్ సహకార సంఘం లో సాయిని.సత్తన్న, ప్రాథమి క ఆరోగ్య కేంద్రంలో సూపరిండెంట్ డా.రవి,విద్యుత్ శాఖ కార్యాల యంలో ఏఈ రవి నాయక్,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు సంఘనబట్ల. దినేష్,బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు ఆకుల.రాజేష్, బీజేపీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు గాజు.భాస్కర్, టిడిపి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఉప్పల. రామ కృష్ణయ్య,కాపు సంఘం భవనంలో చిపిరిశెట్టి. రాజేష్,ఆర్ ఎంపీ & పి ఎంపీ భవనంలో వేముల. రాజేష్,ఆయా గ్రామాల్లో గ్రామశాఖ కార్య దర్శిలు,

పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రధాన ఉపాధ్యాయులు జాతీయజెండానుఎగురవేశారు. స్థానిక నంది చౌరస్థా వద్ద ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పలు రకాల వేష ధారణలో ఆకట్టుకొగా పలు సాంస్కృతిక, సినీ గీతాల కు నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్ర మంలో అన్ని కార్యాలయా ల అధికారులు,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఆయా కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్‌లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





నిజాంసాగర్, ఆగస్టు 15(వుదయం ప్రతినిధి): 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించచుకుని నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలకేంద్రాలు, గ్రామాలలో జెండా పండగ వేడుకలను ప్రజాప్రతినిదులు, నాయకులు, ప్రజలు యువకులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. నిజాంసాగర్ తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ బిక్షపతి, నిజాంసాగర్ ఎస్సై శివకుమార్,

మహ్మద్‌నగర్ తహసీల్దార్ సవాయిసింగ్, నిజాంసాగర్ ఎంపీడీఓ గంగాధర్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు మల్లికార్జున్, మహ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్‌లోకి 25 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



నిజాంసాగర్, ఆగస్టు 15(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టులోకి 25,500 క్యూసెక్కుల వరదనీరు ఇన్‌ఫ్లోగా వచ్చిచ ఏరుతుందని నీటి పారుదల శాఖ ప్రాజెక్టు ఏఈ సోలోమాన్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు కాగా ప్రస్థుతం ప్రాజెక్టులో 1394.92 అడుగులు, పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 17.802 టీఎంసీలకు గాను ప్రస్థుతం 6.781 టీఎంసీల నీరు నిల్వ ఉందని వెళ్ళడిరచారు.

## మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...



మెట్ పల్లి ఆగస్టు 15 (వుదయం విలేఖరి) మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ లో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఉదయం సీనియర్ సివిల్ జడ్జి డి నాగేశ్వర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగనీయుల కృషి ఫలితంగా ఈనాడు మనం స్వాతంత్ర్య ఫలాల్ని అనుభవిస్తున్నామన్నారు అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటిల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతుల్ని అందజేశారు ఈ వేడుకల్లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్ జాయింట్ కార్యదర్శి గజేల్లి రామదాసు క్రీడా కార్యదర్శి బిగుర్ల శంకర్ ఈసి కార్యవర్గ సభ్యులు బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...





కోరుట్ల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో 15 ఆగస్టును పురస్కరించుకొని 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ జాతీయ జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తాజా మాజీ కౌన్సిలర్లు పట్టణ ప్రముఖులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

**జాతీయ జెండా ఆవిష్కరణ...**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**
**భారత జాతికి బ్రిటీష్ కబంధ హస్తల నుంచి విముక్తి చేసి దేశాన్ని నిర్మించింది కాంగ్రెస్ పార్టీ...**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ఆశయ సాధకులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ 1857 సిపాయిల తిరుగుబాటు సందర్భంలో వీరోచితంగా పోరాడిన ఝాన్సీ లక్ష్మీబాయి మొదలు కొని వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలర్పించి స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించారు స్వాతంత్ర్యం నా జన్మహక్కని చాటిన లోకమాన్య బాల గంగాధర్ తిలక్ శాంతి అహింసలతో స్వాతంత్ర్య పోరాటాన్ని శిఖరాగ్రానికి చేర్చిన మహాత్మాగాంధీ ఆజాద్ హింద్ ఫౌజ్ ను నడిపి సమరసేనానిగా నిలిచిన సుభాష్ చంద్రబోస్ చిరునవ్వుతో ఉరికంబమెక్కిన ధీరోదాత్తుడు భగత్ సింగ్ వంటి ఎందరో మహనీయుల త్యాగఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని స్వాతంత్ర్య పోరాటంలోనూ నవభారత నిర్మాణంలోనూ మహోన్నతమైన పాత్ర పోషించిన తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ మహోన్నత తాత్వికుడు సంస్కర్త భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహానుభావుల సేవలు చిరస్మరణీయమని జువ్వాడి నర్సింగరావు అన్నారు ప్రజా సంక్షేమం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అన్నారు భారతదేశ సహజీవన సౌభ్రాతృత్వ విలువల పరిరక్షణ కోసం మనం మరొక్కసారి ప్రతినబూనుదాం స్వాతంత్ర్య ఉద్యమ ఆశయాలను కాపాడుకోవడం కోసం కలిసికట్టుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ముందుకు పోదామని ఆశాభావం వ్యక్తం చేశారు కొందరు మత చిచ్చురేపి ఇంకా రేపాలనీ శాంతిని సామరస్య వాతావరణాన్ని దెబ్బతీయాలనీ తద్వారా అభివృద్ధిని ఆటంకపరచాలనీ విచ్ఛిన్నకర శక్తులు ప్రయత్నిస్తున్నాయని దీన్ని మేధావి లోకం యువకులు విద్యార్థులు ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండి ఈ శక్తుల కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు అనంతరం సీట్లు పంపిణీ చేసుకొని 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు లు పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ళ వివిధ సంఘాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన



79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేస్తున్న ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల పట్టణ మండల నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# త్రిశక్తి మాత ఆలయంలో దుర్గా మాత అమ్మవారికి అభిషేకం...





కోరుట్ల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణమాసం 4వ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష ద్రవ్యాలతో అభిషేకం చండీ హోమం అనంతరం శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని అందులో భాగంగానే శ్రావణమాసం 4వ శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి అనంతరం శివపార్వతుల కళ్యాణం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు ప్రతి శ్రావణమాసంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నోములను నోచుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన అన్నారు

దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దల ఉవాచ తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి నవమి అమావాస్య రోజుల్లో కూడా పూజలు పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని ఆయన అన్నారు శ్రావణ సోమవారం శ్రావణ మంగళవారం శ్రావణ శుక్రవారం శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదే ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు నోములు ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్ వివరించారు అంతేకాకుండా శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసం ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని కటుకం గణేష్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్ ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్ ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్ కోశాధికారి అడువాల ప్రభాకర్ గజ్జల శంకర్ గాజుల రమేష్ చింతకింది సత్యనారాయణ ముల్క గంగాధర్ కార్తీక్ అర్చకులు శివ అధిక సంఖ్యలో మహిళా భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న అయిజ ఎస్సై శ్రీనివాసరావు



అలంపూర్ ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం వేడికొండ, మంత్రాలయంకు వెళ్లే ప్రధానమైన రోడ్డు గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా వంతెన తెగిపోయి వాహనదారులకు, వివిధ గ్రామాల ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీనివాస రావు తన సొంత ఖర్చులతో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని జెసిబి, ట్రాక్టర్లతో మరమత్తు పనులు చేయించి వాహనదారులకు, వివిధ గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలగకుండా మొరం వేసి పనులు చేయించారు. దీంతో ప్రయాణికులు ఇబ్బంది కలగకుండా ప్రయాణిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రంజిత్ కుమార్, రవి, జగదీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మహా నాయకులను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలి

**సీఐ విష్ణువర్ధన్ రెడ్డి**

వెల్దండ ఆగస్టు 15 (వు దయం ప్రతినిధి) ప్రపంచ దేశాలలో భారతదేశం శక్తివంతమైనదిగా మారిందని స్వాతంత్రోద్యమంలో అసువులు బాసిన మహా నాయకులను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ జెండా ఎగురవేశారు ఈ సందర్భంగా ఎస్సై కురుమూర్తి తో కలిసి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మరియు పోలీసులు పాల్గొన్నారు

# ప్రతి తండాలో ఐక్యత ఫౌండేషన్ రక్షిత త్రాగునీటి శుద్ధికేంద్రాల ఏర్పాటుకు కృషి

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి ఆగస్టు 15 (వు దయం ప్రతినిధి) కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో శుక్రవారం రూ.1,50,000(ఒకలక్షా యాభై వేలతో) ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించారుఈ సందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితర్నికల్ తండాప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రక్షిత త్రాగునీటిని అందించడం జరిగిందని,ప్రతి తండాలో కూడా ముఖ్యంగా రక్షిత త్రాగునీటి సమస్య ఉందని, దృష్టికి తీసుకొచ్చారనిఫ్లోరైడ్ నీటి వలన దీర్ఘకాలిక సమస్యల బారిన పడుతున్నారని,నా లక్ష్యం ప్రతి మారుమూల తండాలో ఫ్లోరైడ్ సమస్యను అధిగమించేందుకు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఉచిత రక్షిత త్రాగునీటి వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని,మా ఈ ప్రయత్నం ప్రతి తండాను,ప్రతి గ్రామాన్ని పూర్తిగా ఫ్లోరైడ్ రహితంగా మార్చే ప్రయత్నంగా ముందుకు వెళ్తామని తెలియజేస్తూ,

అలాగే తండాలో నిర్మాణంలో నూతన దేవాలయాన్ని సందర్శించి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. స్థానిక నాయకులు,తండా వాసులు మాట్లాడుతూ..ఇచ్చిన హామీ మేరకు మా తండాకు సురక్షితమైన త్రాగునీటిని అందించి,మా ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటూ,నిర్మాణంలో ఉనా దేవాలయానికి సహకారానికి ముందుకొచ్చి అన్ని రకాలుగా తండా అభివృద్ధికి గొప్ప సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఎల్లపుడు రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీటీసీ,సీనియర్ నాయకులు పవన కుమార్ రెడ్డి గారు,మాజీ సర్పంచ్ లు సోమ్లు నాయక్,రాజు నాయక్,దీప్ల నాయక్ లు,యువజన కాంగ్రెస్ నాయకులురాజునాయక్,గోపాల్, చిన్నా,వినోద్,గణేష్,మునియా, తులసి రామ్,ప్రవీణ్,వినోద్,పవన్, ఆనంద్,రవీందర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ౭౯వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**-దేశ సేవకు పునరంకితం కావాలి.**

**-జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ముందుగా ఎస్పీ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరికీ అధికారులకు సిబ్బందికి ముందుగా 79వ స్వాతంత్ర దినోత్సవం శు భాకాంక్షలు తెలిపారు ప్రతీ ఒక్కరూ దేశసేవకు పునరంకితం కావాలన్నారు స్వాతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకోవడం భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అన్నారు పోలీసు అధికారులు జాతి సమగ్రత సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు ఎందరో మహానుభావులు త్యాగఫలమే ఈరోజు మనందరం స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు మహానుభావుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్ ప్రదర్శన స్వతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన స్టాల్ డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ యొక్క స్టాల్ లో పోలీస్ వ్యవస్థ పని తీరు శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం సైబర్ క్రైమ్ షీ టీమ్స్ ఫింగర్ ప్రింట్ కమ్యూనికేషన్ బాబ్ డిస్పోసల్ టీమ్ ఆయుధాల గ్యాలరీ డాగ్ స్క్వాడ్ మొదలగు వాటి పై సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన స్టాల్స్ ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది ఈ కార్యక్రమంలో ఎస్పి డిఎస్పి వెంకటరమణ సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ మెట్పల్లి డిఎస్పి రాములు డిసిఆర్బి ఎస్బి ఐటి కోర్ ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్ రఫిక్ ఖాన్ శ్రీధర్ రిజర్వు ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు సైదులు రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ లు డిపిఓ కార్యాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కొత్తగూడెం సింగరేణి ఏరియాలో పలుచోట్ల జెండా ఆవిష్కరణలో ఐఎన్టీయూసీ నాయకులతో హాజరైన: రజాక్

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి)79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియా లోని అండర్ గ్రౌండ్ గని ఉపరితల గని మరియు విభాగాలలో పాటు ఆనందగని, రుద్రంపూర్, గౌతమ్ పూర్ ,రామవరం కాలనీలలో ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ఐఎన్టీయూసీ నాయకులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. సత్తుపల్లి జే.వి.ఆర్,ఓ.సి.పి, కిష్టారం ఓ.సి.పి, సి.హెచ్.పి, లలో ఫిట్ కార్యదర్శిల ఆధ్వర్యంలో జాతీయ జెండాలు ఆవిష్కరించి జిఎం కార్యాలయం లో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొని అనంతరం జయశంకర్ గ్రౌండ్ లో జరిగే ఉత్తమ ఉద్యోగుల సన్మానం, స్కూల్ పిల్లల సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బూటిక రాజేశ్వరరావు , చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, బ్రాంచ్ మరియు సెంట్రల్ కమిటీ మెంబర్స్, సకినాల సమ్మయ్య ,ఎం కొమరయ్య, పోశం శ్రీనివాస్ ,తీగల క్రాంతి కుమార్, పిట్ కార్యదర్శిలు గోపు. కుమారస్వామి, చిలక. రాజయ్య, ఎండి. సత్తర్ పాషా, నటరాజ్ ,సిహెచ్. సాగర్, డి. శంకర్ బాబు ,ఈ.మోహన్ రెడ్డి, గాజి. బాలాజీ ,ఎం. రామారావు. పి .నాగేశ్వరరావు, ఐఎన్టీయూసీ నాయకులు ఈశ్వర్ ,నరసింహారావు, వెంకట్రావు, రియాజ్, టిఆర్ఎస్ రాజు, రాజయ్య, సమ్మయ్య ,కాంగ్రెస్ నాయకులు , చిన్ని,వెంకటేశ్వర్లు ,భరత్, అచ్చ నాగరాజు, మల్లికార్జున్, చరణ్, కొలిపాక సత్యనారాయణ ,అబ్బులు, సుబ్బారెడ్డి, డాక్టర్ కరుణాకర్, కాంపల్లి.శ్రీనివాస్, చందులాల్,



హరియా ,జానీ పాషా, కొమరయ్య ,మోహన్ ,శంకర్, రవీందర్, ఈశ్వర్ ,హైదర్ ,రామ్ సింగ్ రెడ్డి ,నర్సింహారావు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇది హెడ్లైన్‌తో సహా, మీ సూచనల ప్రకారం పత్రికా వార్తా రూపంలో సవరించిన కవర్

**-యూరియా నిల్వ చేయకుండా అవసరానికే కొనాలి జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా: ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి): రైతులు ప్రస్తుత అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో యూరియా పంపిణీపై వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి రైతులు యూరియా నిల్వ చేసుకోకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, రైతులు భయపడి ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయకూడదని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటివరకు యూరియా అందని రైతుల వివరాలు సేకరించి వారికి తక్షణం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకే వ్యక్తి తరచుగా యూరియా కొనుగోలు చేసే ఘటనలను గుర్తించి చర్యలు తీసుకోవాలని, అలాగే ఎరువుల డీలర్లు బంధుమిత్రులకు ప్రాధాన్యం ఇచ్చి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్, మంథని వ్యవసాయ అధికారి బి. అంజని, ఏడీఏ కాంతారావు, మండల వ్యవసాయ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సత్యమేవ జయతే సేవాసమితి ఆధ్వర్యంలో 200 జాతీయ జెండాలతో భారీ ర్యాలీ

కోదాడ టౌన్ ఆగస్టు 15(వుదయం) 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యమేవ జయతే సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక నాదెళ్ళ సత్య అనంతలక్ష్మి నిలయము నుండి 100 అడుగుల జాతీయ జెండా వరకు 20 ట్రాక్టర్లు 200 బైకులతో అమరులైన స్వతంత్ర సమరయోధులకు, అమరులైన సైనికులకు, దేశానికి వెన్నుముకైనా రైతన్నలకు సంఘీభావంగా రిటైర్డ్ ఆర్మీ వారితో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాదెళ్ళ బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర తొ లి మలి దశల ఉద్యమంలో, అలు పెరగక పోరాడిన దేశ పోరు కెరటాలకు,స్వేచ్ఛా పిపాసుల కు,ఆత్మగౌరవ పతాకాలకు, త్యాగ ధనులకు,స్వాతంత్ర్య సమరయో ధులకు, అమరవీరుల కుటుంబా లకు, కర్షక, కార్మికులకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. రెండు శతాబ్దాలపాటు జరిగిన మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో, నవయువకులు ఉరికొ య్యలనెక్కారు, చెరసాలల్లో బంధీ లు చేయబడ్డారు, ఒకవైపు శాంతి యుత పోరాటం, మరోవైపు గెరిల్లా యుద్ధ తంత్రాలు, మిలటరీ ఆపరే షన్లతో బ్రిటీషు వారితో ఊపిరి సల పని పోరాటాలు చేశారు. ఈ దేశ బానిస సంకెళ్లను తెంచిన ఎందరో పోరాట యోధుల త్యాగఫలం మ నం అనుభవిస్తున్న ఈ స్వాతం త్ర్యం. మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటే ల్,భగత్ సింగ్, జవహర్ లాల్ నె హ్రూ, బాబు రాజేంద్ర ప్రసాద్ వంటి ఎందరో మహనీయుల పోరుఫలితం ఈనాటి మన స్వాతంత్ర్యం. భారత రాజ్యాంగ శిల్పంలో ప్రపం చంలోని మానవతా సూత్రాలన్నీ ఇమడ్చడమే కాదు, భారత దేశాన్ని..ప్రపంచపటంలో లౌకిక ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన ఘనత మనబాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ ది. వారి స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ ర్యాలీలో 200 జాతీయ జెండాలు



దేశభక్తి పాటలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీలు డా,, చంద్రశేఖర్, డా,, గుండా మధుసూదన్ రావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ కౌన్సిలర్లు బత్తినేని హనుమంతరావు, గుండపనేని పద్మావతి నాగేశ్వరరావు, బత్తినేని వెంకటేశ్వరరావు, చందా నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునిగా టి బాలరాజు

**-క్రమశిక్షణకు మారుపేరు బాలరాజు**

**-విద్యార్థుల పట్ల తనదైన శైలిలో మెళుకువలు బోధించుట**

**-విద్య ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత పట్ల నిత్యం పర్యవేక్షణ**

అన్నపురెడ్డిపల్లి ఆగస్టు 15 : (వుదయం ప్రతినిధి): అన్నపురెడ్డిపల్లి : మండల కేంద్రంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, సామాన్య టీచర్ నుంచి అంచలంచెలుగా ఎదిగి, ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టి. క్రీడా విద్య రంగాలలో విద్యార్థులను భవిష్య ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి, బాలరాజు కృషి చెప్పలేనిదని కొనియాడవచ్చు, బాలరాజు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడం అటు విద్యార్థులలో. ఇటు మండల కేంద్రంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాలరాజు, విద్యార్థులు మరియు తోటి ఉపాధ్యాయులు పట్ల తనదైన శైలిలో మంచి ప్రవర్తన కలిగినటువంటి అంకిత భావంతో, మెలగటం, ఎంతో శోచనీయమని, ఎంతో క్రమశిక్షణతో విద్యార్థులను భవిష్య, ఉత్తమ విద్యావేత్తలుగా తీర్చిదిద్దటంలో బాలరాజు కృషి మరువలేనిదని, పలువురు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మువ్వన్నెల జెండా రెపరెపలాడుతున్న వేళలు స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్. చేతులు మీదుగా స్వతంత్ర దినోత్సవ వేడుక రోజున బాలరాజు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా. మండలంలోని రాజకీయ నాయకులు మరియు అన్ని రంగాల ప్రజలు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు. పాల్గొన్నారు.



# బెజ్జూర్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

బెజ్జూర్ ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి ) బెజ్జూరు మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో మొదట పోలీస్ స్టేషన్లో ఎస్సై సర్దార్ పాషా, చివరగా తాసిల్దార్ రామ్మోహన్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ,వ్యవసాయ కార్యాలయంలో ఏవో నాగరాజు ,సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ ఓం ప్రకాష్ లతోపాటు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ఉపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పలు పార్టీల అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**-ఈరోజటి స్వేచ్ఛ స్వాతంత్రాల వెనుక వేలాది మంది స్వాతంత్ర సమరయోధుల రక్తత్యాగం దాగి ఉంది, వారి త్యాగం మరువలేనిది**

**-జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**

**-జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ.**

ఆసిఫాబాద్ ఆగస్టు 15 ( వుదయం జిల్లా ప్రతినిధి ): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటి పోలీస్ బలగాల సత్కార గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. జిల్లా ప్రజలకు, విద్యార్థులకు, యువతకు, జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి 79 స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు మన దేశానికి అత్యంత గౌరవనీయమైన రోజు. 1947 ఆగస్టు 15న ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా మన దేశం స్వాతంత్ర్యం సాధించింది. ఆ స్వాతంత్ర్యం వెనుక వేలాది స్వాతంత్ర్య సమరయోధుల రక్తం, చెమట, త్యాగం దాగి ఉందని, వారి త్యాగం మరువలేనిది అని అన్నారు.మన ప్రయాణం (పోలీసుల) ప్రతిరోజూ సవాళ్లతో, ఒడిదుడుకులతో నిండి ఉంటుంది, కానీ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటే, మనం ఎదుర్కొనే కష్టాలు చిన్నవిగా అనిపిస్తాయి. స్వాతంత్ర్యం అనేది కేవలం చరిత్రలో ఒక సంఘటన కాదు, అది ప్రతిరోజూ కాపాడుకోవాల్సిన విలువ అని అన్నారు. సమాజం లో శాంతి భద్రతలు లేకుండా మన దేశం నిజమైన స్వేచ్ఛను అనుభవించలేం, అందుకే ప్రతి ఒక్క పోలీస్ అధికారి మరియు సిబ్బంది విధి నిర్వహణలో నిబద్ధత చూపాలి అని అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తించిన పోలీస్ అధికారులకు సేవా పథకాలను జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ గారు అందజేశారు. అనంతరం పోలీస్ మరియు డిపిఓ సిబ్బందికి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పి రామానుజం గారితో పాటు సిఐలు, ఆర్.ఐ.లు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా నిల్వ చేయకుండా అవసరానికే కొనాలి జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా: ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి): రైతులు ప్రస్తుత అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో యూరియా పంపిణీపై వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి రైతులు యూరియా నిల్వ చేసుకోకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, రైతులు భయపడి ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయకూడదని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటివరకు యూరియా అందని రైతుల వివరాలు సేకరించి వారికి తక్షణం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకే వ్యక్తి తరచుగా యూరియా కొనుగోలు చేసే ఘటనలను గుర్తించి చర్యలు తీసుకోవాలని, అలాగే ఎరువుల డీలర్లు బంధుమిత్రులకు ప్రాధాన్యం ఇచ్చి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్, మంథని వ్యవసాయ అధికారి బి. అంజని, ఏడీఏ కాంతారావు, మండల వ్యవసాయ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు.



కుత్బుల్లాపూర్, ఆగష్టు 15,(వుదయం ప్రతినిధి),79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ గాంధీ నగర్ లో మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి.ఉస్మాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా వందన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ వేడుకలో డివిజన్ అధ్యక్షులు శివ కుమార్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మహాదేవి, రాణి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సోహెల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలయ్య కాకా, పాషా భాయ్, నయీమ్, సయ్యద్ యూసుఫ్, చిన్నమ్మ, లక్ష్మి రెడ్డి, సుల్తాన బేగమ్, భాగ్య, జానకీ, నీలా గుప్తా, సల్మాన్, ఆరిఫ్, రహీమ్ ఖాన్, ఆశు, అమీర్, సమీర్, అఫ్సర్ ఖాన్, ప్రవీణ్ కుమార్, వెంకటేష్, వెంకటేష్ యాదవ్, ఇంద్ర, హేమలత, భాగ్య లక్ష్మి, కళావతి, బీబీ, ఆమెనా, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

# 13వ వార్డులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



కోరుట్ల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో 13వ వార్డులో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వార్డు ప్రజలతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ చేపట్టారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా తిరుమల గంగాధర్ మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల ఫలితమే మనకు ఈ స్వాతంత్రం సిద్ధించిందని కావున ప్రతి ఒక్కరు ఆ త్యాగధనుల అడుగుజాడల్లో నడిచి దేశానికి సేవ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తో పాటు 13 వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ నాయకులు మ్యాకల నర్సయ్య ఎడ్ల రమేష్ రేంజర్ల కళ్యాణి ఆర్పి జి వనిత వోలేపు రమ పురాణం మణెమ్మ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు స్థానిక వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



కోరుట్ల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) లయన్స్ క్లబ్ కోరుట్ల గౌరవ సభ్యులు చార్టర్ మెంబర్ సాయిని రవీందర్రావు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఉదయం అయ్యప్ప గుట్ట ప్రాంతంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అభినందనార్థంగా ఒక ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ఉపయోగపడే విధంగా 130 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు గ్లాసులు వితరణ చేశారు ఈ సందర్భంగా విద్యార్థుల ముఖాలపై ఆనందాన్ని నింపారు అనంతరం విద్యార్థులు విద్యార్థుల చప్పట్ల మధ్య రవీందర్రావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు పుట్టినరోజును ఒక సార్ధక దినంగా మార్చిన ఈ మంచి కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి క్లబ్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో లయన్ గుంటుక చంద్రప్రకాష్ (ఎస్ వి డి జి) లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి సెక్రటరీ లక్ష్మారెడ్డి కోశాధికారి నల్ల గంగాధర్ నాయకులు గుంటుక సురేష్ బాబు మంచాల జగన్ కుందారపు మహేందర్ కృష్ణ గుణాకర్ రెడ్డి గంగిరెడ్డి పలువురు సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీచర్లు తల్లిదండ్రులు స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**-జాతీయ జెండాను ఆవిష్కరించిన జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల ఆగస్టు 15(వుదయం ప్రతినిధి) కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు అలాగే మన ప్రెస్ క్లబ్ మా ప్రెస్ క్లబ్ ఐజేయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల ప్రెస్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు బుక్కులు పెన్నులు పంపిణీ చేయడం చాలా సంతోషం అన్నారు ప్రెస్ క్లబ్ సేవలు ఇలాగే కొనసాగాలని ప్రెస్ క్లబ్ కు తను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు అనంతరం కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ సీనియర్ పాత్రికేయులు గంగుల రాంగోపాల్ లు పాల్గొని మాట్లాడుతూ ఎంతోమంది పోరాటాలు త్యాగధనుల బలిదానాల వల్ల భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు బ్రిటిష్ వారిని మన దేశం నుండి తరిమి కొట్టడానికి స్వాతంత్రం సిద్ధించడానికి ఎంతో మంది సమరయోధుల పోరాటం వలన స్వాతంత్రం సిద్ధించిందన్నారు కావున అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా యువత కృషి చేయాలని కోరారు ఈకార్యక్రమంలో పాత్రికేయులు ఆకుల మల్లికార్జున్ నవీన్ సలీం ఫారుకి గోడికే రాజు సామల్ల శ్రీనివాస్ రాజేందర్ సాజిద్ అలీ జిల్లా శ్రీనివాస్ గజం శంకర్ విజయ్ సతీష్ వెంకటేశ్వర్లు రాజేష్ ముసవీర్ నంద్యాడపు శ్రీనివాస్ మోబిన్ నర్సయ్య హైమద్ సాయి సతీష్ నవీన్ రాకేష్ లక్ష్మణ్ గంగాధర్ లక్ష్మణ్ సంతోష్ ఆది శ్రీకాంత్ అశోక్ రమణ అలీ రాజు సలావోద్దీన్ అలీ నవాబ్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ జెండా పండుగలో సురభి నవీన్ కుమార్



కోరుట్ల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జువెల్లరీ ప్రారంభోత్సవ వేడుకలు జువ్వాడి బ్రదర్స్.



మెట్ పల్లి ఆగస్టు 15 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రిష్ జువెల్లరీ షాప్ ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా జువెల్లరీ నిర్వాహకులు జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు లను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు జ్యువెల్లరీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# మెట్పల్లిలో జాతీయ జెండా ఆవిష్కరణలో సురభి నవీన్ కుమార్





మెట్ పల్లి ఆగస్టు 15 (వుదయం విలేఖరి) 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్పల్లి పట్టణంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ జెండా లను ఆవిష్కరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ జెండాను ఆవిష్కరించిన బింగి వెంకటేష్



కోరుట్ల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయం వద్ద భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఈ కార్యక్రమంలో బింగి వెంకటేష్ తో పాటు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎందరో అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్ర దినోత్సవం.

**-టీయూడబ్ల్యూజే(ఐజేయు) అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మమ్మద్ అజీమ్**



మెట్ పల్లి ఆగస్టు 15 (వుదయం విలేఖరి) ఎందరో అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్ర దినోత్సవం అని టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మహ్మద్ అజీమ్ లు అన్నారు 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా టియుడబ్ల్యుజే (ఐజేయూ) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షులు బూరం సంజీవ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు అనంతరం అధ్యక్షులు బూరం సంజీవ్ మమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ఆంగ్లేయులతో పోరాటం చేసి ఎందరో మహానుభావులు వారి ప్రాణాలు సైతం త్యాగం చేసి భారతదేశానికి స్వాతంత్రాన్ని సంపాదించారని వారందరి ప్రాణ త్యాగ ఫలితమే ఈరోజు మనం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని జరుపుకోవడానికి మనం స్వతంత్రులుగా జీవించడానికి కారణం అని అన్నారు గౌరవాధ్యక్షుడు మాసుల ప్రవీణ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా గౌరవ సలహాదారులు దాసం కిషన్ క్యాషియర్ మక్సూద్ జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయోద్దీన్ కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్ కుర్ర రాజేందర్ యానం రాకేష్ రఫీ ఉల్లా సోహెల్ హైమద్ ముత్యాల రమేష్ బాసెట్టి హరీష్ విజయసాగర్ మహమ్మద్ అఫ్రోజ్ మాజీ అధ్యక్షులు ఆగ సురేష్ సభ్యులు బొల్లం రాజు ఆదిల్ పాషా ఏసమేని గణేష్ ఎండి అభిద్ సఫీ రాజశేఖర్ అమ్ముల ప్రవీణ్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ చెట్ పల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ సేవా అవార్డు అందుకున్న డాక్టర్ సుధ



కోరుట్ల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డులు ప్రధానం చేశారు ఇందులో భాగంగా కోరుట్ల ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలను డాక్టర్ చైతన్య సుధ (ఎంబిబిఎస్ డిజిఓ) ఉత్తమ వైద్యురాలు ప్రధానం చేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యధిక ప్రసవాలు చేసి పేద ప్రజల మన్ననలను అందుకొని జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగించేలా కృషిచేసిన ఈ వైద్యురాలిని జగిత్యాల జిల్లా ఉత్తమ డాక్టర్ అవార్డును తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తోపాటు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అదనపు కలెక్టర్ బిఎస్ లత జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకోవడం పట్ల కామాఖ్య హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ట్రెజరర్ శ్రీ గద్దె నరహరి సంతోషం వ్యక్తం చేశారు

# కోరుట్ల పోలీస్ స్టేషన్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

**-జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు**




కోరుట్ల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పోలీస్ స్టేషన్లో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మీ సురేష్ బాబు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబుతోపాటు సబ్ ఇన్స్పెక్టర్ ఎం చిరంజీవి సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మహదేవపూర్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి ఆగస్టు 15(వుదయం ప్రతినిధి)మహదేవపూర్ ప్రెస్ క్లబ్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు శుక్రవారం ప్రెస్ క్లబ్ ఆవరణలో ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులు రామారావు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మీర్జా ముబీన్ అహ్మద్ బేగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం విద్యార్థినిలకు పెన్నులు పుస్తకాల బహుమతులను అందించారు అదే క్రమంలో తీపి పంపకాలు జరిపి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శశాంక్, శివకుమార్, చిటికేసి శ్రీనివాస్, అబ్దుల్ మజీద్, చీర్లవంచ రమేష్ చారి, అడపా రమేష్, దేవేందర్, సాకేత్, వీరగంటి రాజు, సాగర్ల రాజు, సంతు, రాజు,మనోజ్, తో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, చల్లా తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ రాణి భాయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కటకం అశోక్, ఎర్రవెల్లి విలాస్ రావు, ఆకుతోట సుధాకర్, అయిత తిరుపతిరెడ్డి, ధర్మయ్య, గుడాల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మడక మధు, తోపాటు విద్యార్థులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

